# సమ సమాజం

తెలుగు వార్త పత్రిక

శుక్రవారం, 14 ఆగస్టు 2026 | www.samasamajam.net | సంపుటి: 8 | సంచిక: 166 | ధర: ₹5/-


# ఇ20 ఎథనాల్ బ్లెండింగ్ విధానం

## వినియోగదారులకు నష్టం - ఆహారభద్రతకు ముప్పు

**- సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ**




ముడివమురు దిగుమతులు తగ్గించే పేరిట కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇ20 (20% ఇథనాల్ కలిపిన) పెట్రోల్ విధానం వల్ల వాహనదారులు, వినియోగధారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విధానం అమలు వల్ల దేశీయ ఆటోమొబైల్ రంగం భయాందోళనలకు గురుతోంది. పెట్రోల్‌లో నాణ్యతా లోపాలపై పూర్తిస్థాయి కేంద్రం శాస్త్రీయ అధ్యయనం జరుపాలని, రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వ దృష్టికి తేవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తోంది.

### ప్రధాన అంశాలు

- **ఇ20 ఇంధనం:** పెట్రోల్‌లో 20% ఇథనాల్ కలిపిన ఇంధనం
- **ప్రభుత్వ వాదన:** ముడివమురు దిగుమతులు తగ్గి, పర్యావరణానికి మేలు
- **వాస్తవ పరిస్థితి:** నాణ్యతా లోపాలు, వాహనాలకు నష్టం, వినియోగదారులకు భారీ ఖర్చులు
- **ఆహారభద్రతపై ప్రభావం:** ఆహార పంటలను ఇంధన ఉత్పత్తికి మళ్లించడం ప్రమాదకరం

### నాణ్యతా లోపాలపై నివేదికలు

| క్లోరైడ్ పరిమితి | తేమ శాతం | ఫిర్యాదు |
|---|---|---|
| 3 పీపీఎం ఉండాల్సిన క్లోరైడ్ పరిమితి పందల సంఖ్యలో (రాజస్థాన్, ఢిల్లీ, మహారాష్ట్రలలో 400-500 పీపీఎంలకు పైగా) | ఆంధ్రప్రదేశ్‌లో తేమ శాతం ఏకంగా 13,000 పీపీఎం వరకు నమోదు | ఈ నాణ్యతా లోపాలు, ఇంధన నాణ్యతపై ఆటోమొబైల్ తయారీదారుల సంస్థ ప్రభుత్వంకి ఫిర్యాదు చేసింది. |

### ఇ20 ఇంధనం వల్ల తలెత్తుతున్న సమస్యలు

- వాహనాల మైలేజీ తగ్గడం
- ఇంజిన్ భాగాలపై ప్రభావం
- నిర్వహణ ఖర్చులు విపరీతంగా అధికం కావడం
- ఇ20కి పూర్తిగా అనుకూలం కాని పాత వాహనాలపై తీవ్రమైన ఆర్థిక భారం
- ఇ20 ధర సాధారణ పెట్రోల్‌కు సమానంగా ఉండటం



### ఆహారభద్రతకు ముప్పు

- పోషకాహార లోపం కొనసాగుతున్న పరిస్థితుల్లో ఆహార పంటలను ఇంధన ఉత్పత్తికి మళ్లించడం ప్రమాదకరం.
- ఎథనాల్ ఉత్పత్తి కోసం పంటల సరఫరా దెబ్బతింటుంది.
- దేశ ఆహార భద్రతకు ఇది తీవ్ర ముప్పు.



CPI(M)

**ఈ కారణాలన్నింటి రీత్యా 20 శాతానికి మించి ఎథనాల్ కలపడాన్ని నిలిపివేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.**



సమ సమాజం
తెలుగు వార్త పత్రిక
శుక్రవారం, 14 ఆగస్టు 2026 | www.samasamajam.net | సంపుటి: 8 | సంచిక: 166 | ధర: ₹5/-

# రాహుల్ గాంధీకి బిగ్ రిలీఫ్: సావర్కర్ వివాదంపై కేసు కొట్టివేసిన సుప్రీంకోర్టు



**ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నుండి ప్రాసిక్యూషన్ అనుమతి లేకపోవడంతో క్రిమినల్ కేసును కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం నిర్ణయం.**

హిందుత్వ సిద్ధాంతకర్త వి.డి. సావర్కర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో లోక్‌సభ ప్రతిపక్ష నేత (LOP) రాహుల్ గాంధీపై నమోదైన విద్వేష ప్రసంగం (Hate Speech) కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది.

రాహుల్ గాంధీపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ కొనసాగించేందుకు అవసరమైన చట్టబద్ధమైన అనుమతిని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేయకపోవడమే ఇందుకు కారణమని న్యాయస్థానం స్పష్టం చేసింది.

## కేసు నేపథ్యం

| | | |
|---|---|---|
| వివాదానికి కారణం | 2022లో 'భారత్ జోడో యాత్ర' సందర్భంగా సావర్కర్‌పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు. |
| ఫిర్యాదుదారుడు | లక్నోకు చెందిన నృపేంద్ర పాండే (ప్రైవేట్ ఫిర్యాదు). |
| ప్రధాన ఆరోపణ | సావర్కర్‌ను అవమానించేలా, విద్వేషాన్ని పెంచేలా మాట్లాడారని పిటిషన్ దాఖలు. |
| కోర్టు తీర్పు | UP ప్రభుత్వ ప్రాసిక్యూషన్ అనుమతి (Sanction) లేకపోవడంతో కేసు కొట్టివేత. |

## సావర్కర్ - రాహుల్ గాంధీ వివాదం ఏమిటి?

- **రాహుల్ గాంధీ వ్యాఖ్యలు:** సావర్కర్ బ్రిటీష్ ప్రభుత్వానికి క్షమాభిక్ష పిటిషన్లు (Mercy Petitions) రాశారని, బ్రిటీష్ పాలకులకు సహకరించారని రాహుల్ గాంధీ ఆరోపించారు.
- **సావర్కర్ మద్దతుదారుల అభ్యంతరం:** సావర్కర్ స్వాతంత్ర్య సమరయోధుడని, అండమాన్ కాలాపాని జైలులో కఠిన శిక్ష అనుభవించారని, ఆయనను "బ్రిటీష్ సహకారి"గా చిత్రీకరించడం తప్పు అని వారి వాదన.



- **క్షమాభిక్ష పిటిషన్లపై భిన్న వాదనలు:**
  - **విమర్శకుల కోణం:** జైలు నుంచి విడుదల కావడం కోసం సావర్కర్ బ్రిటీష వారికి లేఖలు రాశారని భావిస్తారు.
  - **మద్దతుదారుల కోణం:** అది అప్పటి రాజకీయ పరిస్థితుల్లో జైలు నుంచి బయటకు వచ్చి మళ్లీ దేశ సేవ, రాజకీయ కార్యకలాపాలు కొనసాగించడానికి అనుసరించిన వ్యూహమని వాదిస్తారు.

## సమ సమాజం ప్రత్యేక విశ్లేషణ

"చట్టపరమైన అనుమతులు లేకపోవడంతో సుప్రీంకోర్టు ఈ కేసును ముగించినప్పటికీ, చరిత్ర ఘట్టల్లోని సావర్కర్ పాత్రపై రాజకీయ లబ్ధి కోసం జరుగుతున్న వివాదాలకు ఇది ముగింపు కాదు."



### సంక్షిప్తంగా:

- ✓ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వలేదు.
- ✓ చట్టపరమైన లోపంతో కేసు కొట్టివేత.
- ✓ చరిత్రపై రాజకీయ వివాదాలు కొనసాగుతాయనే సంకేతం.

